క్లుప్తంగా

వైఎస్సార్ బీమా సొమ్ము అందజేత



ఆచంటలో బీమా సాయాన్ని అందిస్తున్న నాయకులు

పెనుగొండ: ఆచంట కోనపోతుగుంటకు చెందిన బొక్కా సత్యవతి(47) గుండెపోటుతో ఆకస్మిక మృతి చెందడంతో వైఎస్సార్ బీమా పథకంలో భాగంగా శనివారం రూ.10 వేలు మట్టి ఖర్చుకు అందజేశారు. త్వరలోనే పూర్తి బీమా సొమ్ములు అందజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పెచ్చెట్టి సత్యనారాయణ, బండి పద్మమోహనరావు, బొక్కా శివన్నారాయణ, కుక్కల కిరణ్‌కుమార్, వేమన అప్పారావు, అలగంజి శ్రీనివాస రావు పాల్గొన్నారు.

వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్ల పంపిణీ



వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేస్తున్న ఎంపీపీ రావూరి వెంకటరమణ

యలమంచిలి: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను స్వీకరించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తల్లులంతా సహకరించాలని ఎంపీపీ రావూరి వెంకటరమణ కోరారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ధర్నాలో ఉన్నా ప్రభుత్వ పథకాలు ఆగకూడదనే లక్ష్యంతో వలంటీర్లతో శనివారం యలమంచిలి కేంద్రంలో తల్లులకు ఈ కిట్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కరోన వంటి కష్టకాలంలో కూడా అండగా ఉన్న ప్రభుత్వానికి మనమంతా రుణపడి ఉండాలని ఆమె కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు రావూరి వెంకట కోటి మురళీకృష్ణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మహ్మద్ హసీనా, వీఆర్వో గోటేటి లక్ష్మీ నరసింహారావు (బుజ్జి) తదితరులు పాల్గొన్నారు.


వెదజల్లే విధానాన్ని పాటిస్తున్న రైతులు



మొగల్తూరులో వరి విత్తనాలను వెదజల్లుతున్న వ్యవసాయ కూలీలు

మొగల్తూరు: దాళ్వా సాగు పనులు ఆలస్యం కావడంతో ఆకుమడులు వేయకుండా విత్తనాలను వెదజల్లే పద్ధతి పాటించాలని వ్యవసాయాధికారులు సూచించడంతో రైతులు వెదజల్లే పద్ధతి పాటిస్తున్నారు. తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలు కారణంగా చేలల్లో నీరు నిలిచిపోయి నీరుబయటకు వెళ్లే మార్గంలేక సుమారు 25 రోజులు సాగు పనులు చేపట్టడం ఆలస్యమైంది. దీంతో వ్యవసాయాధికారులు గ్రామాల్లో పర్యటించి కార్బడిజమ్ మందుతో విత్తనాలను విత్తన శుద్ధి చేసి వెదజల్లే పద్ధతి పాటించాలని రైతులకు సూచనలు చేశారు. మండలలో సుమారు 2320 ఎకరాల్లో దాళ్వా సాగు చేపడతారని అధికారులు అంచనాలు వేసి అందుకనుగుణంగా విత్తనాలను, ఎరువులను సిద్ధం చేశారు.

సొసైటీ డైరెక్టర్ చోడగిరి మృతి



నాగేశ్వరరావు(ఫైల్)

పెనుమంట్ర: వైఎస్సార్ సీపీ ఎస్సీసెల్ సీనియర్ నాయకుడ, వెలగలేరు సొసైటీ డైరెక్టర్ మార్టేరు గ్రామానికి చెందిన చోడగిరి నాగేశ్వరరావు(60) శనివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. పార్టీఆవిర్భావం నుంచి పార్టీలో ఉన్న నాగేశ్వరరావు మార్టేరు పంచాయతీ బోర్డు సభ్యుడుగా పని చేశారు. ఆయన మృతిపై జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి, సొసైటీ అధ్యక్షుడు అల్లం భాస్కరరెడ్డి, సర్పంచ్ మట్టాకుమారి రాము, ఉప సర్పంచ్ కర్రి వేణుబాబు తదితరులు సంతాపం తెలిపారు.

భార్యపై అనుమానంతో భర్త దాడి

భీమవరం అర్బన్: భీమవరం రూరల్ పోలీస్ స్టేషన పరిధిలో శనివారం భార్యపై అనుమానంతో భర్త దాడి చేయడంతో ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. వారు తెలిపిన వివరాలు ప్రకారం అనాకోడేరు గ్రామ పంచాయతీలో తుమ్మగొప్పి గ్రామానికి చెందిన బాలం భవానీ తన బావగారితో మాట్లాడడంతో అనుమానించిన భర్త విజయ్ కుమార్ ఆమెను కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబసభ్యులు భవానీని భీమవరంలోని ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు హెడ్ కానిస్టేబుల్ పి.మహేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి



పోడూరు: జిన్నూరు జెడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు ట్యాబ్‌లను అందజేస్తున్న వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ గుడాల శ్రీహరి గోపాలరావు



పెనుమంట్ర: ఎస్.ఇల్లిందలపర్రు యూపీ పాఠశాలలో విద్యార్థులకు ట్యాబ్‌లను అందజేస్తున్న ఎంపీపీ కర్రి వెంకటనారాయణరెడ్డి

పోడూరు: విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు పిలుపునిచ్చారు. జిన్నూరు జెడ్పీ హైస్కూలులో శనివారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ట్యాబ్‌లను పంపిణీ చేశారు. సర్పంచ్ జమ్ము బేబీ మహాలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన సభలో గోపి మాట్లాడుతూ విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందన్నారు. అందుకే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో విద్యావ్యవస్థను పటిష్టం చేసేందుకు అమ్మ ఒడి, విద్యాదీవెన, విద్యాకానుక, నాడు–నేడు వంటి పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. అనంతరం గోపి పుట్టినరోజు సందర్భంగా హైస్కూల్ విద్యార్థుల మధ్య కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, సొసైటీ చైర్మన్ డీటీడీసీ బాబు, గ్రామ కమిటీ అధ్యక్షుడు భూపతిరాజు సూర్పరాజు, హెచ్ఎం సీహెచ్.శివజ్యోతి, విద్యాకమిటీ చైర్మన్ యడ్ల రమేష్, ఏఎంసీ డైరెక్టర్ జమ్ము మృత్యుంజయరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే పోడూరు జెడ్పీ హైస్కూల్లో, కొమ్ముచిక్కాల హైస్కూల్లో శనివారం జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు ముఖ్యఅతిథిగా హాజరై 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేసిన ట్యాబ్‌లను అందజేశారు. ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, గ్రామసర్పంచ్ శెట్టిబత్తుల సువర్ణరాజు, హెచ్ఎం ఐ.జనార్ధనరాజు, ఎంపీటీసీ పోడూరి నాగరాజరావు, గుంటూరి చంటిరాజు, గ్రామకమిటీ అధ్యక్షుడు నాగరాజు బాలాజీవర్మ పాల్గొన్నారు.

పెనుమంట్రలో...

పెనుమంట్ర: గ్రామీణ ప్రాంతంలో పేద విద్యార్థులు చదువుకునే పాఠశాలలను కార్పొరేట్ స్థాయి స్కూల్స్‌గా తీర్చిదిద్దిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని ఎంపీపీ కర్రి వెంకటనారాయణరెడ్డి అన్నారు. శనివారం పెనుమంట్ర మండలం ఎస్.ఇల్లిందలపర్రు యూపీ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. అనంతరం అధునాతన సౌకర్యాలు కల్పించిన రెండు తరగతి గదుల్లో డిజిటల్ బోధన క్లాస్ రూములను ఆయన ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ సూర్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన సభలో ప్రభుత్వ సేవలను వివరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గొలుగూరి నాగిరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు కొవ్వూరి సూర్యభాస్కరరెడ్డి, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నాయకుడు కొవ్వూరి వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు అండగా సీఎం జగన్



పెనుగొండ: కొడమంచిలిలో ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న దృశ్యం

పెనుగొండ: రాష్ట్రంలో పేద విద్యార్థులకు ఉన్నత విద్యనందించడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా ఉంటున్నారని ఆచంట సర్పంచ్ కోట సరోజినీ వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం ఆచంట ఎంవీఆర్ గవర్నమెంట్ స్కూల్ విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆచంట గ్రామ అధ్యక్షుడు పెచ్చెట్టి సత్యనారాయణ, విద్యా కమిటీ చైర్మన్ పుచ్చకాయల జ్యోతి, వైస్ చైర్మన్ ఆరుపల్లి శ్రీను, నెక్కంటి రామలింగేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే కొడమంచిలి ఉన్నత పాఠశాలలో 62 మంది విద్యార్థులకు ఆచంట సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్ ట్యాబ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు యల్లమెల్లి బేబీ రాజేష్, ఏఎంసీ డైరక్టరు జక్కంశెట్టి వెంకటేశ్వరరావు, పోలిశెట్టి వనమరాజు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ జాతరకు ఏర్పాట్లు

మొగల్తూరు: మొగల్తూరులోని నడివీధి ముత్యాలమ్మ అమ్మవారి జాతరకు ఏర్పాట్లు ఘనంగా నిర్వహిస్తున్నారు. సంక్రాంతి పండుగకు 15 రోజుల ముందు అమ్మవారి ఘటాలను గ్రామంలో ఊరేగించి రహదారి పక్కన ఉన్న పూరిపాకలో ఘటాలను ఉంచుతారు. సంక్రాంతి పండుగ ముక్కనుమ రాత్రి నడివీధి ముత్యాలమ్మ అమ్మవారి జాతరను ఘనంగా నిర్వహించి సాగనంపుతారు. ఈ నేపథ్యంలో శనివారం అమ్మవారి ఘటాలను గ్రామంలో ఊరేగించారు.

సరిపల్లిలో రీసర్వే గ్రామ సభ



సరిపల్లిలో జరిగిన రీ సర్వే గ్రామ సభలో మాట్లాడుతున్న తహసీల్దార్ ఫాజిల్

నరసాపురం రూరల్: రెవెన్యూ పరిధిలోని సమస్త భూరికార్డులను చిత్తశుద్ధితో రీ సర్వే చేశామని తహసీల్దార్ ఫాజిల్ అన్నారు. మండలంలోని సరిపల్లి గ్రామంలో సర్పంచ్ ఈదా సరేష్ అధ్యక్షతన జరిగిన డ్రాఫ్ట్ ఆర్ఓఆర్ గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడారు. రైతుల భూములను సర్వే చేయడం పూర్తయిందన్నారు. సర్వే పూర్తయిన సబ్ డివిజన్ జాబితాలను సభలో చదివి వినిపించారు. దీనికి సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని సూచించారు. దశాబ్దాలుగా రైతులను వెంటాడుతున్న భూ సమస్యలకు భూ సర్వే ద్వారా పరిష్కారం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో రీసర్వే డీటీ జ్యోతి, వీఆర్వో రమేష్, ఎంపీటీసీ సభ్యుడు చిన్నం వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

మహిళపై దాడి

భీమవరం అర్బన్: భీమవరం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం మహిళ మరో చర్చికి వెళ్తుతుందని కొందరు దాడి చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. వారు తెలిపిన వివరాలు ప్రకారం ఎల్‌వీఎన్‌పురం గ్రామానికి చెందిన నేలపాల రాణి చర్చికి వెళ్తుంటుంది. అయితే దగ్గరలో ఉన్న చర్చి రాకుండా మరో చర్చికి ఎందుకు వెళ్తుతున్నావు? అని మల్లాడి పెద్దింట్లు మరో ఏడుగురు నేలపాల రాణి ని కొట్టి గాయపర్చడంతో ఆమె పోలీసులను ఆశ్రయించింది.

దాడిపై కేసు నమోదు

ఉండి: ఆస్తితగాదాల నేపథ్యంలో వ్యక్తిపై దాడికి తెగబడిన వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఉండి మండలం యండగండి గ్రామానికి చెందిన పేరిచెర్ల సత్య సుబ్బవరహాలరాజును అతని బంధువైన పేరిచెర్ల వెంకటపతిరాజు ఆస్తితగాదాల నేపథ్యంలో కొట్టి గాయపరిచాడు. ఆసుపత్రిలో చికిత్స అనంతరం పెద్దల సమక్షంలో సర్దుబాటుకు ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు దర్యాప్తును ఏఎస్సై ఎ.సూర్యనారాయణ చేపట్టారు.

ఆకట్టుకున్న వెంకన్న అలంకరణ



ప్రత్యేకాలంకరణలో వేములదీవి వెంకన్న

నరసాపురం రూరల్: మండలంలోని కాపులకొడపలో ఉన్న వేంకటేశ్వర స్వామి ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. ధనుర్మాసాన్ని పురస్కరించుకుని స్వామి వారిని నవనీత వేంకటేశ్వర స్వామిగా అలంకరించారు. అనంతరం ఆలయ ఆవరణలో అన్న సమారాధన నిర్వహించారు.

దాసాంజనేయ స్వామి హుండీ ఆదాయం రూ.1,19,795

భీమవరం (ప్రకాశంచౌక్): స్థానిక మారుతి టాకీస్ సెంటర్‌లోని దాసాంజనేయ స్వామి దేవస్థానం హుండీల ఆదాయం రూ.1,19,795 వచ్చిందని దేవస్థానం కార్యనిర్వహణాధికారి గొట్టుముక్కల నాగ సీతారామరాజు తెలిపారు. లెక్కింపు కార్యక్రమాన్ని శ్రీ శక్తీశ్వరస్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి కె.శ్రీనివాసరావు పర్యవేక్షించగా, ధర్మకర్తలు రంగ బాబు, రాధాకృష్ణ, శ్యామ్ పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామికి లక్ష తులసి పూజ

వీరవాసరం: ధనుర్మాసాన్ని పురస్కరించుకొని శ్రీకృష్ణదేవరాయ కాపు, తెలగ, బలిజ సంఘ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని రాయకుదురు శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో లక్ష తులసి పూజ చేశారు. విశ్వక్సేన పూజ, పంచామృతాభిషేకాలు, హోమాలు నిర్వహించారు. సామూహిక కుంకుమార్చనలు చేపట్టారు.

ఈవీఎంల గోదాము తనిఖీ

భీమవరం (ప్రకాశంచౌక్): స్థానిక ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాము వద్ద ఏర్పాట్లు, బందోబస్తు, వెబ్‌కాస్టింగ్‌ను కలెక్టర్ పి.ప్రశాంతి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈవీఎంలు, వీవీప్యాట్లు తదితర ఎన్నికల సామగ్రిని గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో పరిశీలించినట్టు చెప్పారు. ఈవీఎంల గోదాము ప్రాంగణంలో ఆర్మ్‌డ్, సాధారణ పోలీసులతో పటిష్ట భద్రత ఏర్పాటు చేశామన్నారు. సిబ్బంది, రాజకీయ పార్టీల ప్రతినిధుల రాకపోకల సమయంలో పోలీసులు నిర్వహించాల్సిన విధులు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, ఎలక్షన్ తహసీల్దార్ వై.దుర్గా కిషోర్, డిప్యూటీ తహసీల్దార్ ఎం సన్యాసిరావు, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు, కామన నాగేశ్వరరావు, మరపట్ల శ్యాంబాబు, కోమటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకూ నిధులతో సమస్యల పరిష్కారం



వల్లూరులో పర్యటిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు



మాజీ మంత్రి శ్రీరంగనాథరాజుకు కృతజ్ఞతలు తెలుపుతున్న నాయకులు

పెనుగొండ: ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోకుండా ఉన్న సమస్యలకు గడపగడపకూ మన ప్రభుత్వం నిధులతో పరిష్కారం లభించిందని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. గడపగడపకూ మన ప్రభుత్వం నిధులతో వల్లూరు ఇందిరమ్మ కాలనీలో రూ.20 లక్షలతో నిర్మించిన డ్రెయినేజీ పనులను శనివారం సాయంత్రం పరిశీలించారు. 15 ఏళ్లుగా ప్రజా ప్రతినిధుల చుట్టూ తిరిగినా పరిష్కరించలేదని, ఇచ్చిన హామీ సత్వరం నెరవేర్చారంటూ కాలనీ వాసులు మాజీ మంత్రిశ్రీరంగనాథరాజును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆచంట ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య, ఎంపీటీసీ ఏడిద రామలక్ష్మీ, సొసైటీ చైర్మన్ నారిన వీర వెంకట సత్యనారాయణ(బాబులు), మూలా ప్రసాద్‌లు పాల్గొన్నారు.

మనస్సే దేవాలయం

ప్రతీ ఒక్కరూ మనస్సే దేవాలయంగా మార్చుకొని పరోపకారిగా మరాలని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. శనివారం ఆచంట పడమటి పాలెం ఎన్టీఆర్ నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన క్రీస్తు ప్రార్ధనా మందిరాన్ని ప్రారంభించారు. సర్పంచ్‌లు కోట సరోజినీ వెంకటేశ్వరరావు, గుబ్బల ఉషారాణి వీర బ్రహ్మం, జక్కంశెట్టి శ్రీరాములు, చిల్లే లావణ్య, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టరు మామిడిశెట్టి కృష్ణవేణి, పెచ్చెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు.

పార్టీ పటిష్టతకు కృషి చేయాలి

ప్రతి ఒక్కరూ వైఎస్సార్ సీపీ పటిష్టతకు కృషిచేయాలని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. పెనుగొండ మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడుగా నియమితులైన సుంకర నాగబాబు శనివారం తూర్పుపాలెంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజును కలసి కృతజ్ఞతలు తెలిపారు. తిక్కిరెడ్డి పవన్, బోణం సుబ్రమ్మణ్యం, నాగిశెట్టి కేదారి, నాగిశెట్టి ఏడుకొండలు, గాజుల బులిపుల్లారావు, రాజేష్ పాల్గొన్నారు.

ఘనంగా గుడాల గోపి పుట్టిన రోజు వేడుకలు



గుడాల గోపికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు




లబ్ధిదారులకు ఇంటి స్థలం పట్టాలు అందిస్తున్న గుడాల గోపి

పాలకొల్లు అర్బన్: వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) పుట్టిన రోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. యాళ్లవానిగరువులో నూతనంగా నిర్మించిన వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఈ వేడుకలు జరిగాయి. పెదగోపరం ఆలయ అర్చకస్వాములు గుడాల గోపి దంపతులకు వేద ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం పలువురు నాయకులు, కార్యకర్తలు పూలమాలలు, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ కట్ చేసి అభినందనలు తెలిపారు. ఎంబీసీ చైర్మన్ పెండ్ర వీరన్న, ఎంపీపీలు చిట్టూరి కనకలక్ష్మి, రావూరి వెంకటరమణ (బుజ్జి), సబ్బితి సుమంగళి, జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరు పెద్దిరాజు, ఇనుకొండ రవికుమార్, జోగి వెంకటేశ్వరరావు, సర్పంచ్‌లు గుబ్బల వేణు గోపాలస్వామి, పాలంకి శ్రీనివాసరావు, కవురు గోపి, గటిగంటి మహేష్, పొన్నమండ నాగరాజు, తుంగా అమూల్య, అనిశెట్టి మల్లిక, ఎంపీటీసీ సభ్యులు కడలి వెంకట సుబ్బలక్ష్మి సొసైటీ అధ్యక్షులు చివటపు నాగేశ్వరరావు, పాలకొల్లు పట్టణ, రూరల్ సీఐలు డి.రాంబాబు, కె.సతీష్ శుభాకాంక్షలు తెలిపారు.

ఇంటి పట్టాల పంపిణీ

అనంతరం మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన 9 మందికి ఇంటి స్థలం పట్టాలు గుడాల గోపి చేతుల మీదుగా అందజేశారు. మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పరసా సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్ర'తో క్రీడాకారుల్లో ఉత్తేజం



పోడూరు: బ్యాడ్మింటన్ పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

మొగల్తూరు: మండలంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు పాఠశాల విద్యార్థులతో పాటు సచివాలయ ఉద్యోగులు కూడా పాలుపంచుకుంటున్నారు. క్రీడాకారుల్లో దాగి ఉన్న ఉత్తేజాన్ని పూర్తి స్థాయిలో బయటపెడుతున్నారు. శనివారం మొగల్తూరు మండలంలోని శేరేపాలెం ఉన్నత పాఠశాల ఆవరణలో కబడ్డీ పోటీలు నిర్వహించగా, కేపీపాలెలో వాలీబాల్ పోటీల్లో క్రీడాకారులు తలపడినట్టు పీడీ సుజాత తెలిపారు.

పోడూరులో..

పోడూరు: పోడూరు జెడ్పీహైస్కూలు ప్రాంగణంలో 'ఆడుదాం..ఆంధ్ర' క్రీడా పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. శనివారం బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. పోడూరు, మినిమించిలిపాడు గ్రామాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సుమంగళి సాగర్, గ్రామసర్పంచ్ శెట్టిబత్తుల సువర్ణరాజు, ఎంపీటీసీ పోడూరి నాగరాజారావు, పంచాయతీ కార్యదర్శి పి.రవి పోటీలను తిలకించారు. జిన్నూరు, గుమ్మలూరు, పండితవిల్లూరు, కవిటం గ్రామాల్లో నిర్వహించిన పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎంపీడీఓ డి.సుహాసిని, ఈఓపీఆర్డీ ఎం.బలరామరాజు పోటీలను పర్యవేక్షించారు.

వైఎస్సార్ సీపీ మండల కమిటీల నియామకం

పెనుగొండ: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆచంట నియోజకవర్గంలోని మండల/క్లస్టర్ కమిటీలను నియామించారు. ఈ మేరకు వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయం నుంచి శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. వైఎస్సార్ సీపీ ఆచంట మండల అధ్యక్షుడిగా జక్కంశెట్టి చంటి, ఉపాధ్యక్షులుగా ముత్యాల జగ్గారావు, బొరుసు రాంబాబులను, జనరల్ సెక్రటరీలుగా మట్టా శ్రీరామ నారాయణ, మండేల శ్రీనివాస్, మోనవర్తి విజయ్, కొప్పాడి సత్యనారాయణలను, కోశాధికారిగా వేమన గాంధీ, కార్యదర్శులుగా ఆకుమర్తి రాంబాబు, కడలి జగదీష్, పెచ్చెట్టి సత్యనారాయణ, చదలవాడ ఆనంద్, జవ్వాది పరమేష్‌లను, కార్యవర్గ సభ్యులుగా బొంతు శ్రీను, కొక్కిర రాంబాబు, బొక్కా శ్రీనివాస్, నక్కా మహేష్, షేక్ మీరా సాహేబ్, కుడిపూడి రామకృష్ణ, పోలిశెట్టి వనమరాజు, గంటి వీరయ్య, మైగాపుల చంద్రరావు, బొక్కా రామకృష్ణ, పంజా సత్యనారాయణ, యర్రగొప్పుల లక్ష్మణరావు, జల్లి అంద్రియ్య, వాసంశెట్టి రాంపండు, దామన శ్రీనివాస్, దిగుమర్తి కృష్ణ మోహన్, బొమ్మిడి నాగబాబులను నియమించారు.

పెనుగొండ మండలంలో ఇలా

వైఎస్సార్ సీపీ పెనుగొండ మండల అధ్యక్షుడిగా నల్లిమిల్లి వేణుప్రతాపరెడ్డి(బాబీ), ఉపాధ్యక్షులుగా బాలం సత్తిరాజు, పులిదిండి వెంకటేశ్వరరావు,జనరల్ సెక్రటరీలుగా శీలం రాజు సుబ్రహ్మణ్యం, కేశరపల్లి రమేష్, మేకా సింహాద్రి అప్పన్నలను, కోశాధికారిగా కండేల్లి బలరామ్, కార్యదర్శులుగా బొబ్బిలి నాగ అయ్యన్న, మానే శ్రీనివాస్, కుడిపూడి శ్రీను, పఠాన్ సబీనా, మాకినీడి కొండలక్ష్మిలను, కార్యవర్గ సభ్యులుగా ఆచంట సరోజని, దంపనబోయిన మంగ, గుబ్బల సూర్యచంద్రరావు, లంకే రతన్‌కుమార్, రొక్కాల శ్యామలరాజు, పూరిళ్ల వీరబాబు, కట్టా లక్ష్మీ, మేకమళ్ల రామకృష్ణారావు, తోరం వెంకటేశ్వరరావు, మల్లుల పెద్దిరాజు, యలమేటి ప్రసాద్, చవ్వాకుల కృష్ణ, మానేపల్లి పురుషోత్తం, కోనా మావుళ్లు, వట్టికూటి నరేంద్రలను నియమించారు.

పెనుమంట్ర మండలంలో ఇలా

వైఎస్సార్ సీపీ పెనుమంట్ర మండల అధ్యక్షుడిగా గూడూరి దేవేంద్రుడు, ఉపాధ్యక్షులుగా కర్రి సోమిరెడ్డి, కర్రి శ్రీనివాస రెడ్డి,జనరల్ సెక్రటరీలుగా పత్తికాయల శ్రీనివాసులు, మందూరు వెంకటేశులు, తాడిపర్తి ప్రసన్న కుమార్‌లను, కోశాధికారిగా దాట్ల రామకృష్ణంరాజు, కార్యదర్శులుగా వర్దినీడి సాంబశివ, కోనాల నాగిరెడ్డి, జలం చంద్ర విజయ్ భాస్కర్, కటికతల మేరీ శాంతి రత్నం, నేలపూడి సదామణిలను, కార్యవర్గ సభ్యులుగా సింకే మనోజ్ కుమార్, అంగరవీర్ వెంకట నాగరాజు, గుడిమెట్ల శ్రీనివాస్ యాళ్ల రెడ్డి, వెలగల వెంకట సామిరెడ్డి, వీరవల్లి రామకృష్ణమూర్తి, నక్కా చిట్టి వెంకట నారాయణ, పూరెళ్ల నాగ వెంకట రమేష్, కంకళ్ల చిన వెంకట్రావు, మేడపాటి శివనాగేంద్రరెడ్డి, తమనంపూడి నాగ పరమేశ్వర రెడ్డి, కర్రి లక్ష్మీనారాయణ రెడ్డి, గుబ్బల వెంకటేశ్వరరావు, నెల్లి కృష్ణ, సత్తి పరమేశ్వర రెడ్డి, చిలకపాటి రామారావులను నియమించారు.